క్లుప్తంగా

రైల్వే గేట్ మరమ్మతు పనులు వాయిదా

డిచ్‌పల్లి: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి రైల్వే గేట్ నెంబర్ 196టీ వద్ద ఈ నెల 7 నుంచి చేపట్టాల్సిన మరమ్మతు పనులను వాయిదా వేసినట్లు రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతు పనుల సందర్భంగా ఈ నెల 6 అర్ధరాత్రి 12 గంటల నుంచి 10వ తేదీ రాత్రి 11 గంటల వరకు డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ నుంచి ఘన్‌పూర్ గ్రామం వెళ్లే రోడ్డులో ఉన్న రైల్వే గేటును మూసి వేయనున్నట్లు గతంలో రైల్వే అధికారులు తెలియజేసిన విషయం తెలిసిందే. అనివార్య కారణాలతో గేటు మరమ్మతు పనులు వాయిదా వేశామని త్వరలోనే మళ్లీ పనులు ఎప్పుడు చేపట్టేది తెలియజేస్తామని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



రుద్రూర్: మండల కేంద్రంలోని ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలో, కోటగిరి మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులకు విద్యార్థులకు బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఏసీపీ సయ్యద్ మస్తాన్ ఆలీ మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైం, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సైబర్ క్రైం అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, ఎస్సైలు సాయన్న, సునీల్ కళాశాల ఇన్‌చార్జి పి.శ్రీలత, ప్రొగ్రాం ఇన్‌చార్జి శివకుమార్, ఎంఈవో శ్రీనివాస్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

'భూభారతి' రికార్డుల పరిశీలన



మాక్లూర్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ భూ భారతి రికార్డులను పరిశీలించారు. రైతుల ఎన్ని దరఖాస్తులను పరిష్కరించారనే వివరాలను, భూ ముల విక్రయాలకు సంబంధించి స్లాట్‌ల వివరాలను తహసీల్దార్ శేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పద్మ, రెవె న్యూ ఇన్స్పెక్టర్ షఫీ ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాక్లూర్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు రామవత్ సురేష్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో ఇంటింటా బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. నాయకులు రమేష్, సాయిలు, విజయ్, రాకేష్, నరేష్, మధు, అరవింద్, రజినీకాంత్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో బూత్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, జిల్లా నాయకుడు ముస్కు భూమేశ్వర్, మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	101,900	వెండి(కిలో)	1,20,000
22 క్యారెట్స్	93,240	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	44	80	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	50	90
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	60	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	20	40
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	80
మెంతికూర	40	80	చామగడ్డ	40	80
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	80
పుదీనా	30	60	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	90			

-సుభాష్‌నగర్





తెయూలో జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ ప్రవీణ్, అధ్యాపకులు, విద్యార్థులు, వైద్యకళాశాలలో ... డాక్టర్లు, సిబ్బంది

జయశంకర్ సార్ సేవలు మరువలేనివి



నగరంలోని కంఠేశ్వర్ వద్ద గల జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

సాక్షి, నెట్‌వర్క్ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో, తె.యూ.లో, ప్రభుత్వ కార్యాలయల్లో, పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు, అధ్యాపకులు జయశంకర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధనలో సార్ సేవలు మరువలేనివని నాయకులు గుర్తు చేసుకున్నారు.



నివాళులు అర్పిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, తదితరులు



రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో...



సారంగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో..



ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



మోపాల్ ఎంపీడీవో కార్యాలయంలో..



మార్కెట్‌యార్డులో.. చైర్మన్ ముప్ప గంగారెడ్డి



గిరిరాజ్ కళాశాలలో..

నాటిన మొక్కలకు ఆర్థిక సహాయం



మాట్లాడుతున్న డీఆర్‌డీవో సాయాగౌడ్



సమావేశంలో పాల్గొన్న జీపీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు

డిచ్‌పల్లి: గత మూడేళ్లలో నాటిన మొక్కలకు కార్బన్ క్రెడిట్ తెలంగాణ సౌభాగ్యం కార్యక్రమం ద్వారా బతికి ఉన్న మొక్కలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీవో సాయాగౌడ్ సూచించారు. బుధవారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజ్‌వీర్ తో కలిసి కార్బన్ క్రెడిట్ తెలంగాణ సౌభాగ్యం కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులకు డీఆర్‌డీవో అవగాహన కల్పించారు. గత మూడు సంవత్సరాల్లో అన్ని రకాల ప్లాంటేషన్లకు, వ్యక్తిగత, ప్రభుత్వ స్థలాలలో నాటబడిన మొక్కలకు వాటి యొక్క కెనోపీని (చెట్టు కొమ్మల విస్తీర్ణం) బట్టి రూ.వేయి నుంచి రూ.12వేలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, ఐటీఆర్‌పి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం 30 సంవత్సరాల వరకు నాటిన మొక్కలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఆర్థిక సహాయం రావాలంటే ముందుగా గ్రామ పంచాయతీల వారీగా గ్రామసభను నిర్వహించి కార్బన్ క్రెడిట్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ తీర్మాణం అందించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. డబ్బులు లేని పేద లబ్ధిదారులకు గ్రామ సమాఖ్య ద్వారా రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందించాలని డీఆర్‌డీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు ముర్రిపాలు తాగించాలి



డిచ్‌పల్లి: బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు తాగించాలని తల్లి పాలతో శిశువుల్లో రోగనిరోధక శక్తి పెంపొందుతుందని అంగన్‌వాడీ టీచర్లు ఎడవెల్లి జ్యోతి, గంద్ర సునీత, గోరంట్ల మహిళా జ్యోతి పేర్కొన్నారు. బుధవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలు అమృతం వంటివని బిడ్డకు ఏడాది వయసు వచ్చే వరకు తల్లి పాలు తాగించవచ్చన్నారు.

విద్యార్థుల పక్షాన పీడీఎస్‌యూ పోరాటం



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: విద్యార్థుల పక్షాన పీడీఎస్‌యూ నిరంతరం పోరాటం చేస్తుందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు. నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అనుమతి లేని ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పులు చేస్తున్న లెక్చరర్స్, సిబ్బందిని వెనకేసుకొస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్. తెయూ నాయకులు గౌతం రాజ్, నగర నాయకులు దుర్గాప్రసాద్, విజయ్, ప్రశాంత్, బాలు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వెల్నెస్ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



వివరాలు తెలుపుతున్న వైద్యులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వెల్నెస్ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆస్పత్రి వైద్యులు దేవేందర్ వివరించారు. బుధవారం వెల్నెస్ ఆస్పత్రి ఆవరణలో శస్త్ర చికిత్స విషయాలను విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు.జూలై 25న మెట్‌పల్లిలోని ఇబ్రహీంపట్నంకు చెందిన గంగా ప్రవళికకు బాబు జన్మించాడు.అప్పుడే పుట్టిన బాబుకు మోషన్ రాకపోవడంతో 28న వెల్నెస్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అన్ని రకాల పరీక్షలు చేశాక కడుపులో నొప్పితో పాటు యూరిన్, స్టూల్ సమస్యను గుర్తించారు. ఇందుకు 24 గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచి అరుదైన కోలాస్టమి లాపరోటమీ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.తక్కువ ఖర్చుతో నిజామాబాదులోనే వైద్యం అందించేందుకు వెల్నెస్ ఆస్పత్రి వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో అనస్తేషియా వైద్యురాలు శృతి శైని, గంగా ప్రవళిక కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

కొనసాగుతున్న తీజ్ వేడుకలు



తీజ్ ఉత్సవాల్లో భోగ్ బండార్ పూజలు చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో బుధవారం మూడో రోజు తీజ్ ఉత్సవాలు కొనసాగాయి. కార్యక్రమంలో భాగంగా భోగ్‌బండార్ పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్ మాట్లాడుతూ.. వర్సిటీలో తీజ్ ఉత్సవాలు జరపడం బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ ఆశయాల మార్గంలో నడవడం ఆనందంగా ఉందన్నారు. బంజారాల సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థు లు కొనసాగించడం అభినందనీయమన్నారు. గిరిజన శక్తి అధ్యక్షుడు శ్రీనురాథోడ్, అకడమిక్ కన్సల్టెంట్ కిరణ్‌రాథోడ్, ప్రవీణ్‌కుమార్, సిబ్బంది మహవీర్, నరేష్, రవీందర్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సాగర్‌నాయక్, రాజునాయక్, రాము, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం



మట్టి గణపతి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు మట్టి గణనాథులను ప్రతిష్ఠించి పూజించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని పోచమ్మగల్లి రవితేజ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించనున్న 54 అడుగుల మట్టి విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అతిపెద్ద మట్టి గణపతిని ప్రతిష్ఠించి ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యూత్ సొసైటీ సభ్యులను అభినందిస్తున్నానన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల కమిటీ సభ్యులు చర్యలు చేపట్టాలన్నారు. జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షుడు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్, బీజేపీ నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, సాయిరాం, ఆనంద్, పవన్, పల్నాటి కార్తీకర్, బాబీ సింగ్, తదితరులున్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం



ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. బుధవారం జక్రాన్‌పల్లి పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్,మండల అధ్యక్షుడు గోపి, ప్రధాన కార్యదర్శి రవీన్, హెచ్‌ఎంలు లింగన్న, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పురుషోత్తమచారి, కమల, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గంట అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిల్‌రావు, రాములు, ఆకుల గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, మోర్తాడ్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు నర్సారెడ్డి, గంగామోహన్, సునీత, వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఘన్‌పూర్‌లో ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌజింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్

డిచ్‌పల్లి: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారని, ఇళ్లు లేని పేదలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, దరఖాస్తు చేసుకుంటే విచారణ జరిపి ఇల్లు మంజూరు ఇస్తారని ప్రభుత్వ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ అంకిత్‌తో కలిసి హౌజింగ్ ఎండీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు వేగవంతంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. బిల్లులు కూడా వెంటనే బ్యాంక్ ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఇసుక కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది ఉన్న అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, హౌజింగ్ ఏఈ అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో లాభాలు



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

ధర్పల్లి: నీటి వసతులున్నా వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ పాం పంటను సాగు చేస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు. మండలంలోని దుబ్బాకలో ఆయిల్‌పాం సాగు చేస్తున్న రైతు నరేష్ గౌడ్ క్షేత్రంలో గెలల కొలతలను నిర్వహించారు. అనంతరం దుబ్బాక, మైలారం, చల్లగర్గ , హోన్నాజీపేట్, రామడుగు, సితాయిపేట్ , ధర్పల్లి గ్రామాలకు చెందిన రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో వెంకటేష్ మాట్లాడుతూ.. ఒక ఎకరం వరి పంటకు అవసరమయ్యే నీటితో మూడు ఎకరాల ఆయిల్‌పాం సాగు చేయవచ్చని పేర్కొన్నారు. పంట నాటిన నాలుగు సంవత్సరాల నుంచి ఒక ఎకరాకి పది టన్నుల దిగుబడి వస్తుందని అన్నారు. ఆయిల్‌పాం సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్పు పరికరాలు అందిస్తుందన్నారు. ఆయిల్‌పాంలో అంతర పంటల సాగుకి రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు లావణ్య, స్నేహలత, మధుసూదన్, ఆయిల్‌పాం కంపెనీ క్లస్టర్ ఆఫీసర్ భూమేష్, రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కలెక్టర్ పరిపాలన అధికారి ప్రశాంత్‌కు బుధవారం ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. అంతకు ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ముందు వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి వై. ఓమయ్య, యూనియన్ జిల్లా కార్యదర్శి చక్రపాణిలు మాట్లాడుతూ కార్మికులకు రూ.10,000 వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు స్రవంతి, లక్ష్మి, రాజమణి, సాయమ్మ, గంగమణి, రూప తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ నాయకుల గృహనిర్బంధం

నిజామాబాద్ సిటీ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారంకోసం ఛలో హైదరాబాద్ వెళ్లకుండా సీఐటీయూ వామపక్ష నాయకులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలో నాందేవ్‌వాడలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్‌ను హౌస్ అరెస్టు చేశారు. సీఐటీయూ పిలుపుమేరకు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా అడ్డకోవడం అప్రజాస్వామికమన్నారు. అరెస్టు చేసిన కార్మికులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తం

జిల్లా సమగ్ర చరిత్ర, సంస్కృతిపై వ్యక్తుల నుంచి వ్యాసాల ఆహ్వానం

సుభాష్‌నగర్: ఆది నుంచి ఆధునిక కాలం వరకు మన ప్రాంతీయ చరిత్ర, సంస్కృతిని సమగ్రంగా, సవివరంగా అందించాలనే మహత్తర ఆశయంతో చరిత్రకారులు, పరిశోధకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాత్రికేయులు, చరిత్ర ప్రేమికులు అన్ని రంగాల వ్యక్తుల నుంచి వ్యాసాలను ఆహ్వానిస్తున్నట్లు ఇతిహాస సంకలన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కలువకోట నరేష్‌కుమార్, కందకుర్తి ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే విజయదశమికి ఈ గ్రంథాన్ని విడుదల చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామని, రచనలు సెప్టెంబర్ 5వ తేదీలోపు పంపాలని పేర్కొన్నారు. చారిత్రక విషయ పరిజ్ఞానం కలిగిన వారు ఎవరైనా జిల్లా చరిత్ర వివరాల్ని పంపవచ్చని, చరిత్ర, కళలు, సాహిత్యం, పాలనావిధానం, గొప్ప వారి చరిత్ర, తదితర విషయాలపై రచనలు చేయవచ్చన్నారు. ఆ రచన మీ స్వీయ రచన అనే హామీపత్రాన్ని జత పర్చాలని తెలిపారు. రచనలను సమితి సభ్యులైన కందకుర్తి ఆనంద్ - 9951939737, దావుల వివేకానంద - 9014363056, డాక్టర్ మర్రిపల్లి భూపతి - 9948183370కి పంపించాలని, లేకుంటే సాఫ్ట్‌కాపీని మెయిల్ ఐడి: ithihasa1 induru@gmail. com కు పంపించాలని పేర్కొన్నారు. పుస్తక సంపాదక కమిటీలో ఉస్మానియా విశ్వవిద్యాలయ విశ్రాంత రిజిస్ట్రర్ ప్రొఫెసర్ కిషన్‌రావు, ఇతిహాస సంకలన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఆర్కియాలజీ అధికారి ఎం వీరేందర్, ప్రొఫెసర్ జయ కిషన్, ప్రొఫెసర్ చందుపట్ల ఆంజనేయులు, సీనియర్ చరిత్ర పరిశోధకులు కందకుర్తి యాదవరావు వ్యవహరిస్తారని వారు తెలిపారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మోర్తాడ్: భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్ మహిళలు ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో ముందంజలో ఉన్నారని సెర్ప్ ఏపీఎం ప్రమీల అన్నారు. మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలను సద్వినియో గం చేసుకోవాలని ఆమె సూచించారు. బుధవారం మండలంలోని సికింద్రాపూర్‌లో మహిళా సంఘాల సభ్యులకు రూ.2 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఏపీఎం మాట్లాడారు. నాయకులు కన్నె సురేందర్, కుంట రమేష్, జేజే నర్సయ్య, భోజాగౌడ్, బంగ్ల దేవేందర్, జీవన్, బాల గంగాధర్, చిన్నారెడ్డి, నితీష్, జలం, బండారి గంగాధర్, సీసీలు కుంట శ్రీనివాస్, పురాస్తు నరేష్, వీవోఏ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

'పీఎం ఫసల్ బీమా' వర్తింపజేయాలి

రుద్రూర్: రాష్ట్రంలోని రైతులకు ప్రధానమంత్రి ఫస ల్ బీమా యోజన వర్తింపజేయాలని పోతంగల్ బీజేపీ మండల అధ్యక్షుడు బజరంగ్ హన్మాండ్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు పోతంగల్ రైతు వేదికలో వ్యవసాయాధికారి నిశితకు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపు డు రైతులను ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు.